# ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం


కుప్పెనకుంట్లలో...


కల్లూరులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఓటు అభ్యర్థిస్తున్న కాటంనేని వెంకటేశ్వరరావు


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెనుబల్లి/సత్తుపల్లి, మే 21 : మండల వ్యాప్తంగా ఈ నెల 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఉప్పలచెలకలో జడ్పీటీసీ చక్కిలాల మోహన్‌రావును మండల అధ్యక్షుడు ఓటు అభ్యర్థించారు. అనంతరం కుప్పెనకుంట్ల, కొత్తకారాయిగూడెం, తుమ్మలపల్లి గ్రామాల్లో పట్టభద్రుల ఇండ్లకు వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి భుక్యా ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, మందడపు అశోక్‌కుమార్, పెనుబల్లి మాజీ సర్పంచ్ తేజావత్ తావునాయక్, కోఆప్షన్‌సభ్యులు ఎస్.కే.గౌస్, ఆవిటి మారేశ్వరరావు, ఆళ్ల అప్పారావు, కొప్పుల రంగారావు పాల్గొన్నారు.

### కల్లూరులో...

పెనుబల్లి, మే 21 : బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదేశాల మేరకు కల్లూరులోని అంబేద్కర్‌నగర్‌లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఇండ్లకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు రాకేశ్‌రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కల్లూరు పట్టణ బాధ్యులు పేడకంటి రామకృష్ణ, మేకల కృష్ణ, మండల కోఆప్షన్‌సభ్యులు ప్రసాద్, ఉప్పలన వెంకటరత్నం, రాచమల్ల నాగేశ్వరరావు, సీ.హెచ్.కిరణ్‌కుమార్, సయ్యద్ రావూఫ్, అజ్మీర జమలయ్య, కాసిమల్ల పావనం, మేకల అంజి, ఇంతియాజ్ పాల్గొన్నారు. అలాగే చండ్రుపట్ల, రఘునాథబంజర గ్రామాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చండ్రుపట్ల మాజీ సర్పంచ్ గొల్లమండల ప్రసాద్, గ్రామ సీనియర్ నాయకులు వల్లభనేని మధుబాబు, దొడ్డపనేని రవి, గోసు ప్రసాద్, పాగా సురేష్, జినుగు సురేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఉప్పలచెలకలో జడ్పీటీసీను ఓటు అభ్యర్థిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు

### వేంసూరులో...

వేంసూరు, మే 21 : పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం ఆ పార్టీ నాయకులు మండలంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, ఎర్ర రమేశ్, మారోజు సురేశ్ పాల్గొన్నారు.

## రాకేశ్‌రెడ్డి గెలుపుకోరుతూ నేడు సండ్ర ప్రచారం

సత్తుపల్లి, మే 21 : వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి విజయం కోరుతూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బుధవారం నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు తల్లాడ, 10 గంటలకు కల్లూరు, 11 గంటలకు పెనుబల్లి, సాయంత్రం 3 గంటలకు వేంసూరు, 4 గంటలకు సత్తుపల్లి పట్టణం, మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న అధికారులు

వేంసూరు, మే 21 : వచ్చే వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ హిందూప్రియాంక, ఎంపీడీవో రమేశ్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై ముందస్తు సమీక్ష సమావేశాన్ని అంగన్‌వాడీ, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టైఫాయిడ్, మలేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. సమావేశంలో సీహెచ్‌వో వెంకటనారాయణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భవానీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడి మృతి

ముదిగొండ, మే 21: మండల పరిధిలోని వనంవారి కిష్టాపురం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నీరుకొండ సతీశ్ (42) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు సతీష్ మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నేడు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం

వైరాటౌన్, మే 21 : మండలంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10గంటలకు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మద్దెల రవి, మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, మీడియా కోఆర్డినేటర్ మోటపోతుల సురేశ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ బానోత్ మదన్‌లాల్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘ నాయకులు, మైనార్టీ నాయకులు, మహిళా సంఘ నాయకులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## జయహో రామానుజ చిత్రంలో సత్తుపల్లి వాసి

సత్తుపల్లి టౌన్, మే 21 : పట్టణంలోని ప్రముఖ జానపద నృత్యకళాకారుడు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డితో ప్రముఖ నిర్మాత, దర్శకులు లైన్ సాయివెంకట్ నిర్మాతగా స్వీయ దర్శకత్వంలో నిర్మించిన జయహో రామానుజ చిత్రం జూలై 12న ప్రపంచవ్యాప్తంగా అత్యధిక థియేటర్లలో రిలీజ్ అవుతుంది. ఈ చిత్రంలో శివునిపాత్రలో సత్తుపల్లివాసి బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి అద్భుత నటనను ప్రదర్శించారు. ఇంతటి గొప్ప అవకాశం తనకు రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఇలాంటి మంచి అవకాశాలు రావడానికి కారణం తనను ఎంతో ప్రోత్సహిస్తున్న ప్రతిఒక్కరికీ బొమ్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వరదాచార్యులకు ఎమ్మెల్సీ తాతా మధు నివాళి

ఖమ్మం, మే 21: ఖమ్మం బ్రాహ్మణబజార్‌కు చెందిన సీనియర్ న్యాయవాది, 1969 తెలంగాణ ఉద్యమకారుడు వరదాచార్యులు మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు వెంటనే వరదాచార్యుల నివాసానికి వెళ్లి అతడి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉషూ పోటీల్లో ఇద్దరికి పతకాలు



ఖమ్మం సిటీ, మే 21: రాష్ట్రస్థాయి ఉషూ పోటీల్లో ఖమ్మం పటేల్ స్టేడియానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు రాణించారు. ఈ నెల 18 నుంచి నిజామాబాద్‌లో జరిగిన జూనియర్ ఉషూ చాంపియన్‌షిప్ పోటీల్లో బీ.విష్ణువర్ధన్ బాక్సింగ్ 80 కేజీల విభాగంలో గోల్డ్‌మెడల్, జీ.సాత్విక్‌నాయుడు సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు. విజేతలతోపాటు ఉషూ కోచ్ పరిపూర్ణాచారిని జిల్లా యువజన, క్రీడల అధికారి సునీల్‌రెడ్డి మంగళవారం అభినందించారు. ఇదే స్ఫూర్తితో ఖమ్మం క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు.

# మంత్రుల దృష్టికి లారీ యజమానుల సమస్యలు

## సానుకూలంగా స్పందించిన భట్టి, పొంగులేటి, తుమ్మల


మంత్రులు తుమ్మల, భట్టిలను కలిసిన లారీ యజమానులు

సత్తుపల్లి టౌన్, మే 21 : సింగరేణి బొగ్గుతోలకం కోసం వారం రోజుల నుంచి చేస్తున్న ఆందోళన తీవ్రతరం చేశారు. మంగళవారం లారీ యజమానులు మూడు బృందాలుగా ఏర్పడి హైదరాబాద్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మంలో రెవెన్యూశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. ఈ సందర్భంగా లారీ యజమానులు ఆందోళన కార్యక్రమం చేపట్టేందుకు ఏర్పడిన పరిస్థితులను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా స్థానికంగా ఉత్పత్తి అయ్యే బొగ్గు 40శాతం లారీ యజమానులకు రవాణా నిమిత్తం ఇవ్వాలని, లేనిపక్షంలో తాము లారీలను అమ్ముకోలేక, డ్రైవర్లకు జీతాలు చెల్లించలేక ఆర్థికంగా చితికిపోతున్నామని మంత్రుల ఎదుట వాపోయారు. స్పందించిన మంత్రులు త్వరలో లారీ యజమానుల సమస్యకు సంబంధించి సీఎండీతో చర్చించి యజమానులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంత్రులను కలిసిన వారిలో సత్తుపల్లి లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు కొండపల్లి రమేశ్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పీఎల్.ప్రసాద్, మౌలాలి, లారీ యజమానులు కోటిరెడ్డి, కిజర్, నజీర్‌బాబు, లియాఖత్, ఐ.శ్రీను, మునీర్, తోట మోహనరావు, చిన్నంశెట్టి సూరిబాబు, వేముల విశ్వనాథం, దాసు, చిన్నంశెట్టి శ్రీనివాసరావు ఉన్నారు.

**సింగరేణి మార్కెటింగ్ జీఎంను కలిసిన లారీ యజమానులు**

సత్తుపల్లి టౌన్, మే 21 : హైదరాబాద్‌లో సింగరేణి మార్కెటింగ్ జనరల్ మేనేజర్ దేవేంద్రను సత్తుపల్లి లారీ యజమానుల సంఘం సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోడింగ్ విషయంలో జరుగుతున్న పలు ఇబ్బందులను దేవేందర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు.


సింగరేణి మార్కెటింగ్ జీఎం దేవేంద్రను కలిసి సమస్య వివరిస్తున్న సత్తుపల్లి లారీ యజమానులు

## గొల్ల,కురుమలను వెంటనే ఆదుకోవాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న

తిరుమలయపాలెం, మే 21: గొల్ల, కురుమలను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల మండలంలోని కాకరవాయి, రాజారం గ్రామంలో దాదాపు 300 గొర్రెలు వివిధ కారణాలతో మృత్యువాత పడ్డాయన్నారు. జిల్లాలో అధికశాతం గొల్ల, కురుమలు మండలంలోనే ఉన్నారన్నారు. ఇటీవల జీవాలు జనిపోయిన కుటుంబాలకు సుమారుగా రూ.30లక్షల మేర నష్టం వాటిల్లిందని, వారికి పరిహారం అందజేయాలన్నారు. తన వంతుగా రూ.2లక్షల ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చెన్నై షాపింగ్‌మాల్లో రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న చెన్నై షాపింగ్‌మాల్ సిబ్బంది

ఖమ్మం, మే 21: తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం చెన్నై షాపింగ్‌మాల్, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఖమ్మంలోని చెన్నై షాపింగ్ మాల్లో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మాల్ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యుడు పీ.రవిచందర్ మాట్లాడుతూ.. తలసేమియా చిన్నారులకు రక్తం లభించడం కష్టతరమవుతున్నందున చెన్నై షాపింగ్ మాల్ బాధ్యులను సంప్రదించామని అన్నారు. వారు తమ సిబ్బందితో రక్తదానం చేయించి తలసేమియా చిన్నారులకు అందించారని అన్నారు. అందుకు వారికి సంస్థ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. షాపింగ్‌మాల్ బాధ్యుడు ఏ.సాంబమూర్తి మాట్లాడుతూ.. తమ సిబ్బంది తమ మాల్ విధులతోపాటు సేవా కార్యక్రమాల్లోనూ పాల్పంచుకోవడాన్ని తమ బాధ్యతగా భావిస్తున్నట్లు చెప్పారు. సంస్థ బాధ్యులు పావని, ఉదయ్‌భాస్కర్, అనిత, మాల్ బాధ్యులు నరేశ్, పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచి రాజీవ్‌గాంధీ

## మంత్రి పొంగులేటి


కూసుమంచిలో రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి పొంగులేటి, నాయకులు రఘురాంరెడ్డి


రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

కూసుమంచి, మే 21: దేశంలో ఐటీ రంగాన్ని నలుదిశలా వ్యాపింపజేసి యువతకు ఉపాధి మార్గాన్ని చూపించిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలో మంగళవారం రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు రామసహాయం రఘురాంరెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, జూకూరి గోపాల్‌రావు, రామసహాయం వెంకటరెడ్డి, హఫీజుద్దీన్, సూర్యనారాయణరెడ్డి, గుండా దామోదర్ రెడ్డి, వెంకటరెడ్డి, బారి వీరభద్రం, మాదాసు వీరభద్రం, సరోజిని, పరశురాం, మహిపాల్, ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

### సత్తుపల్లిలో...

సత్తుపల్లి టౌన్, మే 21 : పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దేశానికి మాజీ ప్రధానిగా రాజీవ్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉడతనేని అప్పారావు, గాదె చెన్నారావు, తోట సుజలరాణి, మందపాటి పద్మజ్యోతి, దొడ్డాకుల గోపాలరావు పాల్గొన్నారు.

### కొణిజర్లలో...

కొణిజర్ల, మే 21 : మండల కేంద్రమైన కొణిజర్లలో భారత మాజీప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ గ్రామకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మన్ నెల్లూరు రమేశ్, కొనకంచి మోషే, గుర్రం రమేశ్, కొనతం ఉమాశంకర్, రవికుమార్, నున్న వెంకటేశ్వర్లు, చెరుకుమల్లి తిరుమలరావు, పెరిక రామారావు, గణేశ్, మాచర్ల వెంకటి పాల్గొన్నారు.


కొణిజర్లలో...

## బ్రిడ్జి పైనుంచి పడి బెంగాల్ కార్మికుడి మృతి

రఘునాథపాలెం, మే 21: బ్రిడ్జి పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ దాని పైనుంచి పడి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటనపై ఖానాపురం హవేలీ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. సీఐ భానుప్రకాశ్ కథనం ప్రకారం.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన గంగా రాజోవర్ (45) గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల్లో భాగంగా సోమవారం ఖమ్మం ధంసలాపురం సమీపంలోని బ్రిడ్జి నిర్మాణంలో కార్మికుడిగా పనులు చేస్తున్నాడు. ఇనుప చువ్వలను వేసే క్రమంలో గంగా రాజోవర్ ప్రమాదవశాత్తూ బ్రిడ్జి పైనుంచి కింద పడిపోయాడు. స్థానికులు, తోటి కార్మికులు అతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అతడి తమ్ముడు ప్రభాస్ రాజోవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బోనకల్లు, మే 21: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను స్థానిక ఎస్సై మధుసూదన్ మంగళవారం రాయన్నపేట గ్రామం వద్ద పట్టుకున్నారు. వైరా మున్నేరు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు తెలుసుకున్న ఎస్సై డ్రైవర్‌ను అనుమతి పత్రాలను అడిగారు. వారి వద్ద ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **భూక్య వీరు,** S/o : **రామ, వయస్సు** : 47 సం||లు, వృత్తి : వ్యవసాయం, **నివాసం** : బిల్యాతండ, మోటాపురం గ్రామము, నేలకొండపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా అశ్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, నేలకొండపల్లి మండలము, రాజేశ్వరపురం గ్రామ రెవిన్యూ, మోటపురం గ్రామ పచాయితీ పరిధిలోని గ్రామ కంఠం నందు గల ఇ.నెం. 6-15 (With Assessment No. 468) యొక్క స్థల విస్తీర్ణము 263.85 చ||గ|| 220-61 చ||మీ||లలో నిర్మించబడిన R.C.C. Roof House నిర్మాణ వైశాల్యం. 274.90 చ||అ|| మరియు A.C. Sheet Roof House నిర్మాణ వైశాల్యం. 502.52 చ||అ|| అందలి విద్యుత్తు సమస్త ఫిట్టింగ్స్ యుక్తముగా, **డాక్యుమెంట్ నెం. 1579/2024** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు:** G.P. Road, **పడమర** : R&B Road, **ఉత్తరం** : భూక్య మిట్యా గారి గృహము. **దక్షిణం** : భూక్య రామచంద్రు గారి గృహము,
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **నెర్సుల నాగమణి,** W/o : **ఉప్పలయ్య, వయస్సు** : 38 సం||లు, వృత్తి : కూలి, **నివాసం** : ఇ.నెం. 13-14, రమణతండ గ్రామము, ఎదుళ్ళచెర్వు, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి పరిధిలోని, తిరుమలాయపాలెం మండలము, ఎదుళ్ళచెర్వు గ్రామ రెవిన్యూ, బాలాజి నగర్ తండ గ్రామ పంచాయితీ పరిధిలోని, రమణతండ గ్రామ కంఠం నందు గల ఇ.నెం. 1-184 (అసెస్మెంట్ నెం.184) యొక్క స్థలము విస్తీర్ణం. 298.66 చ||గ|| లేక 249.71 చ||మీ|| అందులో నిర్మించబడిన R.C.C. Roof House యొక్క నిర్మాణ వైశాల్యం. 213.20 చ||అ||, G.I. Sheet Roof House యొక్క నిర్మాణ వైశాల్యం. 163.20 చ||అ|| మరియు A.C. Sheet Roof Toilet యొక్క నిర్మాణ వైశాల్యం. 32.06 చ||అ||. **డాక్యుమెంట్ నెం. 1197/2024** గల ఈ దాన సెటిల్‌మెంట్ దస్తావేజు స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : మేకల వెంకన్న గారి గృహము, **ఉత్తరం** : నెర్సుల ఉప్పలయ్య గారి ఖాళీ స్థలము & ఇతరుల ఖాళీ స్థలము, **దక్షిణం** : నెర్సుల వీరభద్రం గారి గృహము.
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-3** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుగులోత్, బుజ్జి,** W/o : **రాందాస్, వయస్సు** : 43 సం||లు, వృత్తి : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 5-176, హరిశ్చంద్రాపురం, రామక్రిష్ణాపురం గ్రామ పంచాయితీ, కామేపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా అశ్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, రఘునాథపాలెం మండలం, రఘునాథపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని, రఘునాథపాలెం రెవిన్యూ గ్రామ సర్వే నెం. 338/ఇ/1 మిం.లే., ఖాళీ స్థలము ప్లాటు నెం. 36, విస్తీర్ణం 200-00 చ||గ|| = 167-22 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. 4380/2021** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు:** ప్లాటు నెం. 30, **పడమర** : 25''-0'' వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 35, **దక్షిణం** : ప్లాటు నెం. 37.
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బాధవాత్ నాగార్జున,** S/o : **బాలు, వయస్సు** : 37 సం||లు, వృత్తి : వ్యవసాయం, **నివాసం** : రమణతండ గ్రామం, ఎదులచెర్వు, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా అశ్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం, ఎదులచెర్వు రెవిన్యూ, బాలాజీ నగర్ తండ గ్రామ పంచాయితీ పరిధిలోని, రమణతండ గ్రామ కంఠం నందు గల ఇ.నెం. 1-256 (Assessment No. 256) యొక్క స్థలము విస్తీర్ణం. 167.27 చ||గ|| లేక 139.85 చ||మీ||, అందులో నిర్మించబడిన R.C.C. Roof House యొక్క నిర్మాణ వైశాల్యం. 450.50 చ||అ|| మరియు A.C. Sheet Roof House యొక్క నిర్మాణ వైశాల్యం. 23.56 చ||అ||, **డాక్యుమెంట్ నెం. 1212/2024** గల అట్టి ఈ దాన దస్తావేజు స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** బాదావత్ కోటయ్య గారి ఖాళీ స్థలము, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : రమావత్ కృష్ణ గారి గృహము, **దక్షిణం** : బాదావత్ కోటయ్య గారి గృహము.
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పులిచర్ల స్వర్ణలత** W/o **పులిచర్ల కుమాస్వామి, వయస్సు** : 43సం||లు, **వృత్తి:** గృహిణి, **నివాసం** : ఇ,.నెం.8-110/1, వంగా సుబ్బయ్యగారి వీధి, వి.యం. బంజర గ్రామం, పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి :** జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లిసబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా కిష్టారం గ్రామపంచాయితీ, కిష్టారం రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 318/ఛ, మింజుమలే 484 చ||గ|| సరియగు 404.68 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. :287/2019,** నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : నేరెళ్ళ కృష్ణా ఈ రోజు నా నుండి రిజిష్ట్రీ పొందిన భూమి (స్థలం కొలత49.6అ||) **దక్షిణము** : జేష్ట రాజయ్యగారి భూమి (స్థలం కొలత 85.3 అ||), **పడమర:** గరిడేపల్లి సులోచన గారు ఈ రోజు నా నుండి రిజిష్ట్రీ పొందిన భూమి (స్థలం కొలత 52.9 అ||) **ఉత్తరం** : మీరు ఏర్పరచుకున్న 13 అడుగుల వెడల్పు గల దారి. (స్థలం కొలత 85.3 అ||).
**పలివెల గణేష్ బాబు**
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ రిహాన్ బేగం,** W/o : **షేక్ ఖదీర్ పాషా, వయస్సు** : 41 సం||లు, వృత్తి : గృహిణి, **నివాసం** : ఇ.న8ం. 15-8-193, రోటరీనగర్, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం.5, ఆంధ్రబ్యాంక్ ప్రక్కన, ఖానాపురం హవేలి, ఖమ్మం నగరము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా అశ్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ రెవిన్యూ మండలము, ఖమ్మం నగర మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని, ధంసలాపురం రెవిన్యూలో గల సర్వే నెంబర్లు 482అ/2 మరియు 482/అ/2/2/1 మింజుమలే, ప్లాటు నెం.1, విస్తీర్ణం 380.00 చ||గ||, ప్లాటు నెం.2, విస్తీర్ణం 240.00 చ||గ|| మరియు ప్లాటు నెం. 3, విస్తీర్ణం, 240.00 చ||గ||లు, వెరసి ఏకఖండముగా మూడు ప్లాట్ల మొత్తం విస్తీర్ణం 860.00 చ||గ|| = 719.00 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. 2464/2021** గల విక్రయాస్తికి సరిహద్దులు : **తూర్పు:** ప్లాటు నెం.22, **పడమర** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు మరియు ప్లాటు నెం.4 కొంరత వరకు, **ఉత్తరం** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం** : ప్లాటు నెం.4 మరియు కొప్పుల నరసింహారావు గారి ఖాళీ స్థలము.
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **అజ్మీర శ్రీను** S/o : **రాములు, వయస్సు** : 52సం||లు, వృత్తి : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 4-74, ఎస్.టి. కాలనీ, బాలపేట తండ, బల్లేపల్లి, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయం చుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి:** ఖమ్మం జిల్లా అశ్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, ఖమ్మం అర్బన్ రెవిన్యూ మండలం, ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని మల్లేమడుగురెవిన్యూ సర్వే నెం.209/అ1/1, 209/అ1, 209/అ2, 209/అ3, 209/ఆ3, 209/ఆ4, As per land conversion Mutation by Sy.No. 209/2, 209/3, 209/4, 209/5, **డాక్యుమెంట్ నెం. 5927/2022** అన్ని సర్వే నెంబర్లు : మింజుమలే (Vide TLP No. 02/2019/W/Suda-KMM), నివేశన ఖాళీ స్థలము ప్లాటు నెం. 41 పార్ట్ విస్తీర్ణము : 164-57 చ||గ|| =137-60చ||మీ|| గలట్టి స్థిరాస్తినకు హద్దులు :**తూర్పు** : 30'-0" Wide Road, **పడమర:** Plot No. 56, **ఉత్తరం** : Plot No. 41 Part & 42 Part, **దక్షిణము** : Land of Konakanchi Venkaiah.
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రమావత్ కళ్యాణి,** W/o : **అనిల్, వయస్సు** : 32 సం||లు, వృత్తి : కూలి, **నివాసం** : ఇ.నెం. 6-68, రమణతండ గ్రామము, ఎదుళ్ళచెర్వు, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి పరిధిలోని, తిరుమలాయపాలెం మండలము, ఎదుళ్ళచెర్వు గ్రామ రెవిన్యూ, బాలాజి నగర్ తండ గ్రామ పంచాయితీ పరిధిలోని, రమణతండ గ్రామ కంఠం నందు గల ఇ.నెం. 1-265/11 (అసెస్మెంట్ నెం.292) యొక్క స్థలము విస్తీర్ణం. 261.38 చ||గ|| లేక 218.54 చ||మీ|| అందులో నిర్మించబడిన R.C.C. Roof House యొక్క నిర్మాణ వైశాల్యం. 240.00చ||అ||, మరియు A.C. Sheet Roof Toilet యొక్క నిర్మాణ వైశాల్యం. 238.20 చ||అ||. **డాక్యుమెంట్ నెం. 1198/2024** గల ఈ దాన సెటిల్‌మెంట్ దస్తావేజు స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : గోడ & జి.శరత్ బాబు గారి గృహము, **ఉత్తరం** : గోడ & ఆర్.శ్రీను గారి గృహము, **దక్షిణం** : ఆర్.భారతమ్మ గారి గృహము.
**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**WANTED**
jobs Apply Now!
★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**నిరుద్యోగులకు సువర్ణావకాశం**
★ Training and Placements ...
BPO మరియు Software Companies లో నిష్ణాతులైన 15 సం|| ల అనుభవం కలిగిన ఫ్యాకల్టీ చేత ట్రైనింగ్ ఇచ్చి ప్లేస్మెంట్ చూపించబడును. వివరాలకు సంప్రదించండి ||. 7731948028
KMM

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616